జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





గురువారం, ఏప్రిల్ 9, 2026 పేజీలు:8

### రాష్ట్ర రైతాంగ అభివృద్దే కాంగ్రెస్

# ప్రభుత్వ లక్ష్యం

**ఇచ్చిన మాట ప్రకారం అంచలంచలుగా అభివృద్ధి పనులను ప్రారంభించుటకు శంకుస్థాపన చేస్తున్నాం**

**తెలంగాణ రాష్ట్ర క్రీడాలు, మత్స్య శాఖమంత్రి వాకిటి శ్రీహరి**




**నర్వ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర రైతాంగ అభివృద్ధి నా లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర క్రీడాలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు, బుధవారం నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా 10 కోట్ల నిధుల పనులకు శంకుస్థాపనలు చేశారు, శ్రీపురం కలవాల మధ్యలో వాగుకు ఆరున్నర కోట్ల వ్యాయామంతో బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు, అదేవిధంగా రాయకోడు గ్రామానికి 3.12 కోట్ల నిధులతో మంజూరైన 32/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం పనులకు శంకుస్థాపన

### ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు

# చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ డాక్టర్ వినీత్**




### రైతుల సాగునీటి కష్టాలకు

# శాశ్వత పరిష్కారం

**- హన్వాడ మండలంలో మూడు చెక్ డ్యాంలకు శంకుస్థాపన - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



### పదోన్నతి బాధ్యతలను

# మరింత పెంచుతుంది

**-జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బద్రీ నాయక్ ఇటీవలే ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ బద్రీనాయక్ కు అభినందనలు తెలిపి ఏ.ఎస్.ఐ హోదాకు సంబంధించిన స్టార్స్ అలంకరించి



### రాష్ట్ర రైతాంగ అభివృద్దే కాంగ్రెస్

# ప్రభుత్వ లక్ష్యం

చేశారు, ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మాట ప్రకారంగా రైతులకు విద్యుత్తు కష్టాలు రాకుండా 32 బై 11 కెవి విద్యుత్ ప్రకేంద్రాన్ని కచ్చితంగా తెప్పించి ఇస్తానని ప్రస్తుతం అట్టి పనులను ప్రారంభించామన్నారు, ఈ విద్యుప కేంద్రం ద్వారా ఈ ప్రాంతంలోని నాలుగైదు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉంటుందని రైతులకు ఎంతో దోహదపడుతుందన్నారు, ఇదే విధంగా శ్రీపురం గ్రామంలోని వాగుకు బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలంలో ఆ ప్రాంత ప్రజలు వాగు దాటడానికి ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటుండే వారిని ఎత్తైన బిడ్జి నిర్మాణానికి పనులను ప్రారంభించామన్నారు, అట్టి పనులను కూడా త్వరలోనే పూర్తయితాయని తెలిపారు, రాయికోడు విద్యుత్తు ఉపకేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేసి రైతులకు త్వరగ అందుబాటులోకి తేవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు, ఇదే విధంగా రాయకోడు నుండి దండు రోడ్డు వరకు 9:30 కోట్ల తో బీటీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు, టెండర్లు అయిన వెంటనే అట్టి పనులను కూడా ప్రారంభిస్తామని పూర్తి చేస్తామని ఈ రోడ్ అయితే ఈ ప్రాంత రైతులకు, ఆయా గ్రామాల ప్రజలకు నియోజకవర్గానికి రాకపోకలకు అందుబాటులో అతి సమీపంగా ఉంటుందని తెలిపారు, అంతకంటే ముందు బెక్కరి పల్లె పెద్దకడమూరు, కొత్తపల్లి గ్రామాలలో, పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు, అనంతరం నర్వ ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమాలలో ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్ ఇ ప్రవీణ్ కుమార్, ఏడి గంగాధర్, ఈ ప్రవీణ్ కుమార్, డి ఈ లక్ష్మి నరసింహులు, ఏ ఈ రాజేందర్ గౌడ్ ఆ గ్రామాల సర్పంచులు చంద్రశేఖర్, శశికళ, కాంగ్రెస్ నాయకులు డి కృష్ణారెడ్డి, ఆత్మకూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్, ఆనందు, ఆంజనేయులు గౌడ్, గాయపగౌడ్,

22,022



## రైతుల సాగునీటి కష్టాలకు

# శాశ్వత పరిష్కారం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలంలో రైతుల సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కీలక అడుగు పడింది. నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ నిధులు ?830.50 లక్షలతో మూడు చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇబ్రహీంబాద్ (?227.50 లక్షలు), ముని మోక్షం (?268 లక్షలు), వేపూర్ (?335 లక్షలు) గ్రామాల్లో చెక్ డ్యాంల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పనులను ప్రారంభించి, రైతులకు ఉపయోగపడే విధంగా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ డ్యాంల నిర్మాణంతో ప్రాంతంలోని రైతులకు సాగునీటి కొరత గణనీయంగా తగ్గి, వ్యవసాయానికి స్థిరమైన నీటి వనరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. భూగర్భ జలాలు మెరుగుపడి, పంటల దిగుబడులు పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేసినట్లు, రైతు బంధు వంటి పథకాల ద్వారా పెట్టుబడి సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు వేముల కృష్ణయ్య యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చెన్నయ్య, నాయకులు వంకం యాదిరెడ్డి, నవనీత, అచ్చన్న, గంగిరెడ్డి, కోస్గి యాదయ్య, నర్సింహులు, రఘు దాసరి, షబ్బీర్ హుస్సేన్, లింగం నాయక్, విజయ్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదేళ్లలో ఒక్క ఇల్లైనా ఇచ్చారా

### గతంలో మేమిచ్చిన ఇండ్లు భూములే
### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో
### తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

**నర్వ ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి**

బి ఆర్ ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో నర్వ మండలంలోని 19 గ్రామాలలో ఒక్క ఇల్లయిన ఇచ్చిండ్రా చూపించండి అని గత ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు, నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ, ప్రజలను మోసం చేసి గత ప్రభుత్వం ఓట్లు వేయించుకొని గద్దెనికి చేసింది ఏముందని ఎద్దేవా చేశారు, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, గదులు ఇంత పొడుగు ఉండాలా అంతా పొడవుండాలని కలబులి మాటలు చెప్పి కాలం గడుపుకొని ప్రస్తుతం ఏమి గతైంద్రు చూస్తున్నారు కదా మీరు , మేము అట్లా కాదు అనుకున్నవన్నీ ప్రజలకు అంచలంచెలుగా నెరవేరుస్తాం మండలములో ఏ ఒక్క గ్రామానికి కూడా బీటీ రోడ్డు లేదు అనే మాట రాకుండా రోడ్ల ను వేయిస్తామని ఇంకా మూడు సంవత్సరాల సమయం మాకు ఉందన్నారు, ప్రస్తుతం రాంపూర్ గేట్ టు నర్వ డబుల్ బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టేందుకు టెండర్లు



పూర్తయ్యాయి అన్నారు, ప్రస్తుతం మండలంలోని 500 ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు ఆ గ్రామాల్లో పేదలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు, అవసరమైన ఇండ్లను ఇచ్చేందుకు నేను సిద్ధంగా ఉండాలని అన్నారు, అవసరమైన వాళ్ళందరూ కూడా ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు చేసుకొని నిర్మించుకోవాలని సూచించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియలు అధికారులు జాక్యం చేయకుండా వెనువెంటనే బిల్లులు చెల్లించాలని ఆదేశించారు, అంతకంటే ముందు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ మల్లారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, ఆ శాఖల అధికారులు, ఆయా గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

29

## ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి)

ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల పేర్లు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిఎస్పి నల్ల పు లింగయ్య , 2024 లో 34, 2025 లో 24 ఈ సంవత్సరం ఇప్పటిదాకా 10 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని, గత నెలలోనే 4 కేసులు నమోదైనట్లు వివరించారు. ఆయా కేసులు ప్రధానంగా భూ వివాదాల పైనే అవుతున్నాయన్నారు. అనంతరం ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ.. ఫిర్యాదులు వస్తే ఖచ్చితంగా ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. కానీ గ్రామస్థాయిలోనే ఫిర్యాదులు రాకుండా అక్కడే పరిష్కారం చేసుకుంటున్నట్లు తెలుస్తోందన్నారు. అకౌంట్ డీటైల్స్ లేనందున ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించింది నష్టపరిహారం చెల్లింపు విషయంలో ఆలస్యం జరుగుతోందని సీ సెక్షన్ అధికారిని జయసుధ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ/ ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ ఖలీల్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, ఏ ఎస్ డబ్లు ఓ పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుంది

శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ పదోన్నతి కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా,బాధ్యతను మరింత పెంచుతుందని,పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని స్టేషన్‌కు వచ్చే బాధితుడి కష్టాన్ని సానుభూతితో వినడం,వారికి తక్షణ సహాయం అందించడం,న్యాయం జరిగేలా కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని,ముఖ్యంగా మహిళలు,పిల్లలు,నిరుపేదలు వంటి బలహీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలన్నారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిజాయితీ,సేవాభావం వంటి విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిస్తే మరిన్ని అవకాశాలు,మరింత గుర్తింపు లభిస్తాయని తెలిపారు.

## పిఎన్ జీ తో వంట గ్యాస్ సరఫరాకు కసరత్తు.

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)**

భవిష్యత్తులో ఎల్పిజి గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పిఎన్ జీ( పైపుడ్ నాచురల్ గ్యాస్) తో కమర్షియల్ అవసరాలకు వంట గ్యాస్ సరఫరాకు కసరత్తు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

బుధవారం సిజిడి (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్) జిల్లా కమిటీ సభ్యులతో పిఎన్జి గురించి జిల్లా కలెక్టర్ గారి చాంబర్లో మాట్లాడారు. పైప్ లైన్ ద్వారా కమర్షియల్ అవసరాలకు గ్యాస్ పంపిణీ చేసేందుకు జిల్లాలో ఉన్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని, ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పైపుడ్ నాచురల్ గ్యాస్ సరఫరాకు మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారం అందించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, రోజు మన జిల్లాకు అవసరమైన సిలిండర్లు వస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సుమారు 2800 బుకింగ్స్ జరుగుతున్నాయని, వినియోగదారులు గ్యాస్ బుక్ చేసిన మూడు రోజుల్లోనే డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సైదులు, వెంకటరమణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, రంగారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్డబ్ల్యూఎస్, మొగులప్ప డిఆర్డిఓ మెగా కంపెనీ ప్రతినిధి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సామాన్య ప్రజలతో మెట్రోలో ప్రయాణం చేసిన మంత్రి జూపల్లి

**కొల్లాపూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

మెట్రో స్టేషన్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు టికెట్ తీసుకొని సామాన్య ప్రజలతో రైల్లో ప్రయాణం కొల్లాపూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే రాష్ట్ర



పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నగరంలో సామాన్య ప్రయాణికుడిలా మెట్రో రైలులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆర్భాటాలకు భిన్నంగా ఆయన అత్యంత సాదాసీదాగా మెట్రో ఎక్కారు నగరంలోని ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం ఆయన ఎర్రమంజిల్ స్టేషన్ నుంచి మియాపూర్ వరకు మెట్రోలో వెళ్లారు.

మెట్రో స్టేషన్ కు చేరుకున్న మంత్రి స్వయంగా టికెట్ తీసుకుని ప్లాట్‌ఫాంపైకి వెళ్లారు రైలులో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో, మంత్రి సీటు కోసం ప్రయత్నించకుండా తోటి ప్రయాణికులతో కలిసి నిలబడే ప్రయాణించారు. ఈ క్రమంలో తోటి ప్రయాణికులతో ఆయన ముచ్చటించారు మెట్రో ప్రయాణంలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

మంత్రి గారిని తమ మధ్య చూసిన ప్రయాణికులు తొలుత ఆశ్చర్యపోయినా ఆయన పలకరింపుతో ఉత్సాహంగా మాట్లాడారు. పలువురు ప్రయాణికులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపగా మంత్రి ఎంతో ఓపికగా వారితో ఫొటోలు దిగారు. ట్రాఫిక్ చిక్కులు లేకుండా గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవడానికి మెట్రో ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా మంత్రి అభిప్రాయపడ్డారు. ఎటువంటి హడావుడి లేకుండా మంత్రి ఇలా సామాన్యుల ప్రజల మధ్య కలిసిపోవడం చూసి తోటి ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# పదోన్నతులతో గౌరవం

## -బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలి : జిల్లా ఎస్పీ





**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి బ్యూరో)**

మహబూబ్‌నగర్ జిల్లా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మరియు డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పదోన్నతి సందర్భంగా జిల్లా ఎస్పీ దరవత్ జానకి కార్యాలయంలో పదోన్నతి చిహ్నాలను బహుకరించారు. డిసిఆర్‌బిలో విధులు నిర్వహిస్తున్న జనార్ధన్ (పిసినం. 492), వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కరుణాకర్ చారి (పిసినం1028), శ్రీనివాస్ (పిసినం1999)లు పోలీస్ కానిస్టేబుల్ హోదా నుంచి హెడ్



కానిస్టేబుల్ హోదాకు పదోన్నతి పొందిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతి అనేది గౌరవంతో పాటు మరింత బాధ్యతను కూడా తీసుకువస్తుందని పేర్కొన్నారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించాలని సూచించారు. శాఖ ప్రతిష్టను మరింత పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డీఎస్పీ రమణా రెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ నర్సింలు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీవీ ఏఈ జేఏసీ పిలుపు - ఆర్టిజన్ల నిరవధిక సమ్మె ప్రారంభం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి బ్యూరో)**

టీవీ ఏఈ జేఏసీ పిలుపు మేరకు బుధవారం నుండి ఆర్టిజన్లు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెలో అధిక సంఖ్యలో ఆర్టిజన్లు, ఆన్‌మ్యాండ్ మరియు పీస్ రేట్ కార్మికులు పాల్గొన్నారు.

ఈ సమ్మెకు విద్యుత్ సంస్థలోని 1104 యూనియన్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ, ఒకే సంస్థలో ఒకే విధమైన నియమాలు అమలు కావాలని, ఆర్టిజన్లకు ఎపి ఎస్ ఈ బీ నిబంధనలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

327 యూనియన్ ఐ ఎన్టీయూసి జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ మాట్లాడుతూ, ఆర్టిజన్ల డిమాండ్లు న్యాయసమ్మతమైనవని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే ఎస్టీ యూనియన్ నాయకుడు బలరాం మాట్లాడుతూ, ఆర్టిజన్ల సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జేఏసీ ప్రధాన డిమాండ్లలో విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిజన్ల కన్వర్షన్, ఎపి ఎస్ ఈ బీ రూల్స్ అమలు, ఆన్‌మ్యాండ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తింపు, 04-12-2016కు ముందు అర్హతలు కలిగిన కాంట్రాక్ట్ కార్మికులకు గుర్తింపు, పీస్ రేట్ కార్మికులకు 30 రోజుల పనిదినాలు కల్పించడం, జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు చెల్లించడం, 2026 పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు వంటి అంశాలు ఉన్నాయి. ఈ సమ్మెలో ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎం.ఏ. జాకీ, డివిజన్ చైర్మన్ పెంటయ్య, బండారి రాములు, హై 58 యూనియన్ నాయకులు మ్యాకల గౌరయ్య, కట్ట శ్రీనివాస్, నసీరోద్దీన్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



# తడకలి వారి తండా గ్రామపంచాయతీ లో సీఎంఆర్ చెక్కుల పంపిణి



**కొల్లాపూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండలం పరిధిలోని తడకల వారి తండా గ్రామం లో అనారోగ్య కారణాల తో చికిత్స పొందిన బాధితురాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎంఆర్ సహాయ నిధి కింద సీఎం ద్వారా మంజూరైన చెక్కును గ్రామ కొండూరు గ్రామం మాజీ సర్పంచ్ నల్లబోతుల గోపాల్ గారి సహకారంతో తడకలి వారి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. తడకల కవలమ్మ వైఫ్ ఆఫ్ నరసింహ కు సీ.ఎం.ఆర్ చెక్ అందజేశారు. ఈ సందర్భంగా తడకల వారి తండా గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మినిగా శ్రీనివాసులు మరియు మినిగా గణేషు నెంబర్ కురుమయ్య రెండో వార్డ్ నెంబర్ టి రాము మరియు మినిగా సుధాకర్ ఆర్ కృష్ణయ్య నాయుడు మినిగా రవి మినిగా జగదీష్ మినిగా నరసింహ వారితో పాటు ఉన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు

## అక్రిడేటేషన్ ప్రక్రియ నిరంతరం

## టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చక్కెర రామచంద్రయ్య



**కొల్లాపూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న సంఘ భవనంలో ప్రెస్ మీట్ సమావేశంలో కొల్లాపూర్ ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో జర్నలిస్టుల సమస్యల పైన మాట్లాడుతున్న టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చక్కెర రామచంద్రయ్య. అక్రెడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగింపు సమాచారం పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటన. జర్నలిస్టుల దరఖాస్తులపై వస్తున్న వార్తలతో జర్నలిస్టులు ఆందోళన చెందవద్దు అని చక్కెర రామచంద్రయ్య వివరించారు, ఏప్రిల్ 10న రాష్ట్ర స్థాయి అక్రెడిటేషన్ కమిటీ సమావేశంవచ్చిన దరఖాస్తులపై స్క్రూటినీ నిర్వహణ ఉంటుంది ఆ తర్వాతఅర్హులైన వారికి కొత్త అక్రెడిటేషన్ కార్డుల మంజూరు. ప్రతి ఒక్కరుజర్నలిస్టులు ఆన్లైన్‌లో దరఖాస్తులు అప్లోడ్ చేయాలి అని మాట్లాడారు. ఏప్రిల్ నెలలోనే అక్రెడిటేషన్ ప్రక్రియ పూర్తి లక్ష్యంజిల్లా స్థాయిలో కూడా కమిటీ సమావేశాలు ఈ నెలలోనే. జిల్లాల వారీగా అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ అర్హులైన జర్నలిస్టులు వెంటనే ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలి. జర్నలిస్టులకు టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చక్కెర పకీరయ్య పిలుపునిచ్చారు.

# జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

గద్వాల ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):యాసంగి 2025-26లో రైతులు పండించిన మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసేందుకు రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రమౌళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల జిల్లాలోని ఐజ, శాంతినగర్ సొసైటీలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గద్వాల మార్కెట్ యార్డ్ పరిధిలో కూడా మొక్కజొన్న కేంద్రాలు తెరవడం జరుగుతుందని, రైతులు మొక్కజొన్నలను దళారులకు అమ్మి నష్టపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కేంద్రాలలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో మెనూ అమలు చేయాలి





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)**
జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బాలుర, ఆనంద నిలయం( బాలికల) వసతి గృహాల ను తనిఖీ చేశారు. బాలుర వసతి గృహంలో మరుగు దొడ్లను, గదులను, డైనింగ్ హాల్, వసతి గృహ పై కప్పును పరిశీలించారు. వంటగదిలో సరుకుల నాణ్యతను చూశారు. అక్కడి మెనూ బోర్డును చూసి, మెనూ ప్రకారం టిఫిన్, స్నాక్స్, రాత్రి భోజనం ఇస్తున్నారా అని హాస్టల్ వార్డెన్ ను ప్రశ్నించారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన మెనూ ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలో ఉన్న ఆనంద నిలయాని (బాలికల వసతి గృహం) కి వెళ్ళి పరిసరాలను చూశారు. వంటగదిలోకి వెళ్ళి వంట మనుషులతో మాట్లాడి మెనూ గురించి ఆరా తీశారు. రోజూ ఖచ్చితంగా మెనూ ప్రకారమే పిల్లలకు ఆహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. అదనపు మరుగు దొడ్ల కోసం ప్రతిపాదనలు చేసి పంపాలని వార్డెన్ కు



సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, వార్డెన్ నిర్మలా పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా లోని గ్రామాపంచాయతీ లలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులను కొన్ని గ్రామాలలో అక్రమ తొలగింపులకు గ్రామ పాలకవర్గం పూనుకుంటున్నదనీ ఇట్టి అక్రమ తొలగింపులు సారికాదని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసిఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎదురింటి నర్సింలు, బోయిన్ పల్లి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో టియుసిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణా గ్రామా లలో కొత్త పాలకవర్గం కొలువుదీరిన తరువాత సర్పంచ్ లు మొదటగా గ్రామ పంచాయతీ కార్మికులనే టార్గెట్ చేశారన్నారు. మా బంధువులు కాదని, మా కులం కాదని, మా పార్టీ కాదని, మేము చెపితే వినడం లేదని, లేదా మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడని ఇలా ఏదో ఒక కారణాలు చెప్పి కార్మికులను అక్రమంగా తొలగిస్తున్నారు. ఇది సరైనది కాదన్నారు. ఒక కార్మికుడు గత 18 సంవత్సరాల నుండి 350 రూపాయలకే పనిచేస్తూ నేడు అది కాస్త పెరిగి 9500 రూపాయలు అయ్యింది అన్నారు. అంటే ఇన్ని రోజులు కార్మికుడు చాలీ చాలని వేతనం తోనే బ్రతుకీడుస్తున్నాడు అన్నారు. ప్రతి నిమిషం ప్రతి రోజు ప్రజలకు



అందుబాటులో ఉంటూ గ్రామాన్ని శుభ్రం చేయడం లో ముందు ఉంటున్నారు. నేడు "పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్టు " కార్మికుల మీద సర్పంచ్ అధికారం ఉపయోగించి తొలగిస్తున్నారు. ఇది సరి కాదు అన్నారు. ఈ తొలగింపుల పై కలెక్టర్ గారు కలుగచేసుకొని ఆపాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమం లో టీ యూ సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి. నర్సింహా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎదిరింటి నర్సిములు తదితరులు ప్రసంగించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి ఏ ఓ గారికి వినతిపత్రం ఇచ్చారు. ధర్నా లో జిల్లా లోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు వెంకటయ్య, జయరాం, ఎర్రన్న, ఒడెప్ప తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం పీఠాధిపతులకు ఆహ్వానం పలికిన శేషదాసుల వంశస్థులు

మల్దకల్ ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ శేష దాసుల 141 వ,ఆరాధన మహోత్సవాలు ఈనెల 23 నుండి 25 వరకు జరుగుతాయి.ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శేషదాసుల వారి అష్టమి సందర్భంగా హన్నాలి ప్రహల్లాద చారి ఆధ్వర్యంలో శ్రీశేష దాసుల వంశీయులు ధీరేంద్ర దాస్,రాఘవేంద్ర దాస్,విష్ణు తీర్ధ లు బుధవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శుభుదేంద్ర తీర్థ శ్రీపాదులు వారిని కలిసి ఆరాధన ఉత్సవాల ఆహ్వాన పత్రికను స్వామీజీకి అందజేసి ఆశీర్వాదం పొందడం జరిగింది. ఈకార్యక్రమంలో పట్వారి అరవిందరావు, బాబురావు,సత్యనారాయణ చారి,రమేష్ ఆచారి,చంద్రశేఖర రావు,ప్రద్యుమ్న తదితరులు పాల్గొన్నారు.



# ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.18 లక్షల పరిహారం

## – ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి గ్రామస్తుల కృతజ్ఞతాభివందనం



**జడ్చర్ల, ఏప్రిల్ 08, ప్రజా జ్యోతి**
ఇచ్చిన హామీ ప్రకారం ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పరిహారాన్ని రూ.18 లక్షలకు పెంచించడంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేసిన కృషికి కృతజ్ఞతగా గ్రామస్తులు బుధవారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ముందుగా సింగిల్ ఫ్యామిలీకి రూ.6.5 లక్షలు, జాయింట్ ఫ్యామిలీకి రూ.16 లక్షలు ప్రకటించిన పరిహారాన్ని సమానంగా రూ.18 లక్షలకు పెంచాలని ఎమ్మెల్యే పట్టుదలగా ప్రభుత్వంతో చర్చలు జరిపిన ఫలితంగా నిర్ణయం అమలులోకి వచ్చింది. దీంతో నిర్వాసితులకు భారీగా లాభం చేకూరగా, మొత్తం రూ.142 కోట్ల అదనపు పరిహారం మంజూరైంది. ఇప్పటికే రూ.150 కోట్లు విడుదల కాగా, మిగతా నిధులు కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తమ కోసం నిరంతరం కృషి చేశారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆయన పట్ల ప్రేమాభిమానాలు, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**వడ్డేపల్లి ఏప్రిల్ 8(ప్రజాజ్యోతి):**
జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలం జులకల్ గ్రామానికి చెందిన గుడ్డేన్న కుమారుడు ( చిన్న /పావని)ల వివాహం బుధవారం జూలెకల్ ఎంబి చర్చి నందు జరిగింది. ఈ వివాహానికి హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జులకల్ మాజీ సర్పంచ్ ఉదయ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఐజ మాజీ ఎంపీపీ సుందర్ రాజ్, జులకల్ రవి,జులకల్ గ్రామస్తులు,ఏబు,తిమ్మరాజు,తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా స్కూల్‌పై డిపిఓ ఆకస్మిక తనిఖీ

చిన్నంబావి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి)చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీఓ రామస్వామి తో కలిసి పాఠశాలను సందర్శించిన ఆయన సుమారు నలభై నిమిషాల పాటు పాఠశాల నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన డిపిఓ, బోధన విధానం, పాఠ్య ప్రగతిపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి, వంటశాల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. విద్యార్థినులకు అందిస్తున్న స్నాక్స్‌పై కూడా ఆరా తీసి, పోషకాహారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే స్నాక్స్, భోజన సరఫరాకు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేసి, వాటిని క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. .ఈ సందర్భంగా డిపిఓ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థినుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యతో పాటు సమతుల్య ఆహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.



# కమిషన్లకు అలవాటు పడిన వారే రిజర్వాయర్లపై రాద్ధాంతం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి
- గొల్లపల్లి, ఏదుల రిజర్వాయర్లపై గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యత
- కాంగ్రెస్ ప్రభుత్వం పాత ప్రాజెక్టులకే కొనసాగింపు అని స్పష్టం



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): రిజర్వాయర్ల పేరుతో కొందరు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, కమిషన్లకు అలవాటు పడిన వారే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి విమర్శించారు. బుధవారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్లపల్లి రిజర్వాయర్ కోసం జీవో నంబర్ 105 తీసుకువచ్చింది ఎవరో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలను మరిచి ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఏదుల రిజర్వాయర్ 2800 ఎకరాల్లో నిర్మించబడిందని తెలిపారు. అయితే ఆ రిజర్వాయర్ ద్వారా వనపర్తి నియోజకవర్గానికి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందడం లేదని పేర్కొన్నారు. రెగ్యులేటర్ ఏర్పాటు చేశామని చెప్పే నాయకులు, దాని కింద ఉన్న బుద్ధారం రిజర్వాయర్ ఎత్తు ఎంత అనే విషయాన్ని చెప్పాలని ప్రశ్నించారు. ఆయకట్టు వివరాలు లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం సరైంది కాదన్నారు. 2016లో గొల్లపల్లి రిజర్వాయర్‌కు సంబంధించి జీవో తీసుకువచ్చింది అదే నాయకులు కాదా అని నిలదీశారు. డ్రోన్ సర్వేలు నిర్వహించి, వాటికి అదనంగా నిధులు కేటాయించిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు.

కేఎల్ఐ పరిధిలో 4.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని, అవసరమైన నీటి నిల్వల కోసం 40 రిజర్వాయర్లు అవసరమని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు. సర్వేలో రూ.4250 కోట్ల వ్యయం అంచనా రావడంతో, తరువాత 20 రిజర్వాయర్లను మాత్రమే రూ.2460 కోట్లతో ఆమోదించారని తెలిపారు. ఆ 20 రిజర్వాయర్లలో వనపర్తికి చెందిన గొల్లపల్లి, గోపాల్పేట, ఖిల్లా ఘణపురం, బుద్ధారం, బుద్ధారం స్టేజ్-2, గట్లఖానాపురం రిజర్వాయర్లు ఉన్నాయని చెప్పారు. వీటిలో 6 నుంచి 8 టీఎంసీల నీటి నిల్వ సాధ్యమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులనే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని, కొత్తగా ఏమీ చేయలేదని ఆరోపించడం తగదన్నారు. గత పాలకులే చేపట్టిన పనులను పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వినతులు ఇవ్వకుండా అనవసర ధర్నాలు చేయడం సరికాదన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీష్ రావు తీసుకున్న నిర్ణయాలను కూడా గుర్తు చేశారు. రిజర్వాయర్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి సరైన పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పేరుతో దెబ్బతీశారని విమర్శించారు. పునర్వ్యవస్థీకరణలో పాత రిజర్వాయర్లు డౌన్ స్ట్రీమ్‌లోకి వెళ్లిపోయాయని, ప్రస్తుతం బుద్ధారం, బుద్ధారం స్టేజ్-2, పోల్కేపహాడ్, గొల్లపల్లి రిజర్వాయర్ల ద్వారానే సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఈ రిజర్వాయర్ల నిర్మాణానికి సంబంధించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విన్నవించామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికలందరికీ హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)

గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో హెచ్ పి వి వ్యాక్సిన్, ఆసుపత్రుల నిర్వహణపై వైద్యాధికారులతోపాటు అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 ఏళ్లలోపు బాలికలకు గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు ప్రభుత్వం హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయడానికి అన్ని చర్యలు తీసుకుంటోందనీ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో వసతి గృహాలులో ఉండే విద్యార్థినులకు ప్రతి 14 ఏళ్ల బాలికలకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయించేలా హెచ్ ఎం లు, వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖ పరిధిలో వారి సహకారంతో హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ ఎప్పటికీ రాకుండా ఉండేందుకు 14 -15 సంవత్సరాల కిశోర బాలికలకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ ను ఉచితంగా ఇవ్వడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఆసుపత్రుల నిర్వహణ పై కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలోని మక్తల్ మద్దూర్ కోస్గి లో ఆసుపత్రుల సమస్యలు ఉంటే తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ జయచంద్ర మోహన్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్,డి సి హెచ్ ఎస్ మల్లికార్జున , మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ సంపత్ ,ఆర్.ఎం.ఓలు వైద్యులు తదితరులు పాల్గొన్నారు..

# దామరగిద్దలో భారతీయ కిసాన్ జిల్లా శిక్షణ శిబిరం

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)

బుధవారం భారతీయ కిసాన్ సన్ జిల్లా శిక్షణ శిబిరం దామరగిద్ద మండలం శిరిడి సాయిబాబా మందిరం నందు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షులు కావాలి వెంకటేష్ అధ్యక్షతన రాష్ట్ర సంఘటన మంత్రి రాజారెడ్డి గారు మరియు రాష్ట్ర కోశాధికారి మాణిక్ రెడ్డి గారు పాలమూరు ఇంచార్జ్ గజేందర్ గౌడ్ గారు రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ గారి సమక్షంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భారతీయ కిసాన్ సంగం శిక్షణ శిబిరం సందర్భంగా గ్రామ రైతాంగ సమస్యలు రైతాంగం ఎదుర్కొంటున్న విషయాలు సంఘటితంగా సంఘం కమిటీలుగా గ్రామ కమిటీలు గా ఏర్పడి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వ వారధిగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యగా పరిష్కరించడానికి భాగస్వామిగా సంఘటితంగా ఉంటే ఏ సమస్య పరిష్కరించాలని పరిష్కార మార్గం ఏర్పడుతుందని వివిధ మార్గాల ద్వారా రైతాంగ సమస్యలు ఎన్నో ఎప్పటికీ ఎదుర్కొంటుంటే ఉంటుంటాము కావున ప్రతి గ్రామన్న రైతులు ఒక సంఘంగా ఏర్పడి అందరూ కలిసికట్టుగా సంఘటితంగా ఉంటే సమస్య పరిష్కారానికి మార్గం ఏర్పడుతుంది కాబట్టి ఇట్టి విషయాలు భారతీయ కిసాన్ సాంగ్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ కమిటీలు ఏర్పడి మండల కమిటీలు ఏర్పడి జిల్లా కమిటీ ద్వారా సంఘటితంగా సంఘాలు వివిధ సమస్యలకు మార్గాలు పరిష్కారాలు కావడానికి అవకాశం చాలా ఉంది కాబట్టి ఈ యొక్క శిక్షణ శిబిరంలో చాలా విషయాలు రైతులు ఎదుర్కొనే సమస్యలకు వేదిక ఉంటుంది కాబట్టి భారతీయ దేశంలో అత్యధిక పెద్ద రైతు సంఘం భారతీయ కిసాన్ సాంగ్ ద్వారా సామాజిక సేవ ద్వారా మన సమస్యని మనమే పరిష్కరించుకొని దేశానికి సేవ చేసే భాగ్యం మనకు దొరుకుతుంది అందరికీ సేంద్రియ ఆహారం అందించి ఆరోగ్యం కాపాడుటలో మనము ప్రాధాన్యత నిచ్చి మన భూములను సారవంతం చేసుకుని అధిక దిబుడలను సాధించి ఆర్థికంగా నిలువుతోక్కునాలే సంఘం యొక్క నియమ నిబంధనలు పాటించి గ్రామాల ఆర్థిక అభివృద్ధిని రైతు కుటుంబాలు లాభసాటిగా ఉండాలి రాబోయే తరాలకు మార్గం చూపించాలి దేశభక్తిని పాటించాలి దేశానికి నిస్వార్థంగా ఆహారం అందించాలి అదే మన విధానం కావాలి సంఘటితంగా ఉండాలి సమస్యను పరిష్కరించాలి ఎన్నో మార్గాలు ఆవేశంతో కాకుండా ఆలోచన చేస్తే ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించి అధిక లాభాలను సాధించుకుందాం ఇందులో భాగంగా నోరు మంది రైతులు పాల్గొనడం జరిగింది వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు మండల అధ్యక్షులు జిల్లా కమిటీ పాల్గొనడం జరిగింది





# వరిదాల ఊర చెరువుపైపులైన్ పనులను పరిశీలించిన కౌన్సిలర్. మాజీ కౌన్సిలర్.

కొల్లాపూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి

కొల్లా పూర్ మునిసిపల్ కేంద్రంలో 13వ వార్డు కొత్తగా 12వ వార్డు శివాజీ నగర్, తుల్జా భవాని నగర్ గత నాలుగు సంవత్సరాల నుండి వరిదాల ఊర చెరువు తూమును తీసేసి పైపు వెయ్యడం ద్వారా వర్షాకాలంలో వచ్చే నీరు శివాజీ నగర్ కాలనీ ప్రజల ఇళ్లల్లోకి వరద నీరు చేరి ఇంట్లో నష్టం వాటిల్లుతుంది. కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి ఇసుక ,సిమెంట్ వరద నీరుకు కొట్టుకుపోయి నష్టపోతున్నారు కాబట్టి మరొకసారి నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్కూ.జు శివ కృష్ణ గారితో మరియు చెరువు కట్ట సుందరీ కరణ కాంట్రాక్టు వారిని పిలిపించి గత నాలుగు సంవత్సరాల నుండి శివాజీ నగర్ కాలనీ వాసులకు నష్టం జరుగుతుంది ఇలా మరొకసారి ఇబ్బంది జరగకూడదు కాబట్టి మీరు ఈ సుందరీకరణ భాగంగా చెరువు కట్ట అవతల పారుతున్న ఆ నీటిని పైపు ద్వారా లేదా కాంక్రీట్ రూట్ మెంట్ ద్వారా వారికి రక్షణ గోడ కల్పించి దాన్ని వచ్చే వర్షపు సంవత్సరానికి మరోసారి నష్టం జరగకూడదు అని చెప్పి వారితో మాట్లాడడం జరిగింది .మేకల శిరీష మాజీ కౌన్సిలర్ కిరణ్ యాదవ్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

బి. సురేందర్ సింగ్ పాల్గొన్నారు.



# హరీష్ రావు పర్యటనతో ప్రభుత్వంలో గుబులు

- గొల్లపల్లి సభకు కోర్టు అనుమతి
- ప్రజాస్వామ్యానికి శుభ సూచకం
- ప్రతిపక్షం ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి
-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): గొల్లపల్లి సభకు న్యాయస్థానం అనుమతి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. హరీష్ రావు పర్యటనతో ప్రభుత్వంలో గుబులు మొదలైందని ఆయన విమర్శించారు. ప్రజాధనాన్ని కాపాడేందుకు గొల్లపల్లి సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో తన నివాసంలో బుధవారం పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలు, సమావేశాలు నిర్వహించడం ప్రజల ప్రాథమిక హక్కు అని స్పష్టం చేశారు. 14 ఏళ్ల పాటు శాంతియుతంగా ఉద్యమాలు నడిపామని, సభల నిర్వహణకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం పనిచేయాలని, ప్రజాధనం వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వానికి స్థానం లేదని, వాగ్దానాలు నెరవేర్చలేక నిరసనలను అణచివేయడం తగదని విమర్శించారు. రైతు దీక్షలకు హరీష్ రావు సంఘీభావం తెలపడం స్వాగతార్హమని, రైతులకు మద్దతుగా ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్తామని వెల్లడించారు. సభకు ముందుగా అనుమతి ఇచ్చి అకారణంగా రద్దు చేయడం పోలీసుల వైఖరిని ప్రశ్నించారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ప్రతిపక్ష బాధ్యత అని, ప్రజా సంఘాల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అధికార యంత్రాంగం ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించడం సరైంది కాదని విమర్శించారు. కేసీఆర్ కాలంలో ప్రాజెక్టులు తక్కువ ఖర్చుతో, బహుళ ప్రయోజనాలతో రూపుదిద్దుకున్నాయని తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా, మద్దతు ధరల వంటి సంక్షేమ పథకాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందన్నారు. భూసేకరణ అంశం ప్రభుత్వానికి సవాలుగా మారిందని పేర్కొన్నారు. గొల్లపల్లి--చీర్కపల్లి రిజర్వాయర్ల అవసరంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవసరం లేని ప్రాజెక్టుల కోసం భారీ భూసేకరణ చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, జగదీశ్వర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మాణిక్యం, వనం రాములు, వేణు యాదవ్, రఘువర్ధన్ రెడ్డి, దొడ్ల రాములు, నాగన్న యాదవ్, వెంకట్ సాగర్, సూర్య వశం గిరి, చిట్యాల రాము, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, సయ్యద్ జెమిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ

- నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం
- కేజీబీవీ అభివృద్ధికి రూ.88 లక్షల పనులకు శంకుస్థాపన
- అంగన్వాడీలకు 538 స్మార్ట్ ఫోన్ల పంపిణీ
- విద్యార్థులు శ్రద్ధగా చదవాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచన



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహంలో గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ.88 లక్షలతో చేపట్టనున్న అదనపు మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో పలు మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలు అద్దె భవనాల నుంచి సొంత భవనాలకు మారడం అభినందనీయమన్నారు. ఇప్పటికే ఏదుల, రేవల్లి మండలాల్లో కొత్త కార్యాలయాలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి రూ.32 లక్షలు కేటాయించి వేగంగా పూర్తి చేయడం శ్లాఘనీయమన్నారు. కొత్త భవనాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపర్చేందుకు 538 5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. టెక్నాలజీ వినియోగంతో సేవలు మరింత సమర్థవంతంగా అందించవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సర్పంచ్ మద్దిలేటి, డీఈఓ అబ్దుల్ ఘని, బిడబ్ల్యూఓ సుధారాణి, తహసీల్దార్ వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్, నాయకులు శ్రీహరిరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల సెంటర్ల ను పరిశీలించిన తహసిల్దార్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం కోటకొండ కొల్లంపల్లి లింగంపల్లి ,చిన్న జట్రం బోయిన్ పల్లి, బండగుండ, అభంగాపూర్ గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వర్కు కొనుగోలు కేంద్రాల సెంటర్లను పరిశీలించిన నారాయణపేట మండల తహసిల్దార్ అమరేందర్ కృష్ణ, మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలప్పుడు అకాల వర్షాలు వచ్చినా ధాన్యం తడిసిపోకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పిపిసి లు ఏర్పాట్లు చేయాలని వారిని ఆదర్శించారు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకోరావాలని బుకీపరులను వారు ఆదేశించారు, వరి కొనుగోళ్లప్పుడు పర్యవేక్షణ చేయాలని మండల గిర్ధవార్లను ఆదేశించారు తహసిల్దార్ అమరేందర్ కృష్ణ
కార్యక్రమంలో, మండల గిరిధవార్లు మధుసూదన్, గోపాల్ రావు, వివిధ గ్రామాల ఏ ఈ ఓ లు,జిపిఓ లు బుక్ కీపర్ లు పాల్గొన్నారు



# పెద్దమారూర్ గ్రామంలో 103 సర్వే నంబర్ భూమిపై వివాదం

**కోర్టు తీర్పు ఉన్నా వేధింపులు -- బాధితుల ఆవేదన**
**రెవెన్యూ అధికారులపై తీవ్ర ఆరోపణలు**







**చిన్నంబావి, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారూర్ గ్రామంలో భూ వివాదం మరోసారి ఉద్రుతరూపం దాల్చింది. గ్రామానికి చెందిన ఎత్తం బిచ్చన్న కుటుంబానికి సంబంధించిన 103 సర్వే నంబర్ భూమి వ్యవహారం మళ్లీ వివాదానికి కేంద్రబిందువైంది.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఈ భూమి కేసు 1996లో ప్రారంభమై 2002లో కోర్టు తీర్పు వెలువడింది. అనంతరం 2003లో అప్పీల్, 2004లో మళ్లీ విచారణ జరగగా, చివరికి కోర్టు ద్వారా తప్పేట మన్యం భూమిపై హక్కులు తమకే వచ్చినట్లు తెలిపారు. అప్పటి నుంచి సుమారు 25 సంవత్సరాలుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు.అయితే ఐదేళ్ల క్రితం ఎత్తం బిచ్చన్న అకాల మరణం తర్వాత పరిస్థితులు మారాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆయన బ్రతికున్నంత వరకు ఎవరూ ఈ భూమిపై వివాదం సృష్టించలేదని, ప్రస్తుతం కొంతమంది రాజకీయ ప్రభావంతో రెవెన్యూ అధికారులను ప్రభావితం చేసి కొత్తగా వివాదం సృష్టిస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా పత్రిక ప్రకటనలో చక్కెర మహేష్ మాట్లాడుతూ, తమ కుటుంబం 25 సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూమిలో ఇప్పుడు రెవెన్యూ అధికారులు రాళ్లు పాతి ఇబ్బందులు కలిగిస్తున్నారని, సర్వే ఆర్ఐలు మామూళ్ల కోసం వ్యవహరిస్తూ మాదిగల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ భూమి కోర్టు తీర్పు ప్రకారం మాదిగలకే చెందిన తప్పేట మన్యం భూమిగా గుర్తింపు పొందిందని, మాలలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. కోర్టు తీర్పు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం రెవెన్యూ సర్వే ఆర్ఐలు బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు.పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
వివాదం తీవ్రరూపం దాల్చడంతో బాధిత కుటుంబం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. భూమిపై అక్రమంగా జోక్యం చేసుకుంటున్న వారిపై, అలాగే బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరుతున్నారు.
ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయము పార్కింగ్ కార్యాలయముగా మారినది






**కొల్లాపూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న మండల ప్రజాపరిషత్ కార్యాలయము హాలు ఆవరణలో బైకులకు పార్కింగ్ మాదిరిగా ఉన్న స్థలం. ప్రజల సమస్యలు పరిష్కరించే మండల పరిషత్ కార్యాలయము ప్రజలకు దేవాలయం తో సమానం అలాంటి దేవాలయాన్ని పార్కింగ్ స్థలము గా కనపడుతున్న దృశ్యం. అక్కడ ముందరనే మూడు రంగుల జెండా దిమ్మె ఉన్నది, బ్రిటిష్ వారి నుండి విముక్తి చేసుకొని భరతమాత పురిటిగడ్డ భారత్ మాతాకీ జై అనే నినాదం ఉన్న గడ్డ భరతమాత బిడ్డలు, మూడు రంగుల జెండా కోసం ఎందరో మహనీయులు మేధావులు మహానుభావులు స్వతంత్ర సమరయోధులు పోరాడి బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టి స్వతంత్రం తీసుకు వచ్చిన స్వతంత్ర సమరయోధుల రోజుల స్మరించుకునే మూడు రంగుల జెండా దిమ్మె,

దాని పక్కనే బైకులను ఆపుతున్నారు. మూడు రంగుల జెండా దిమ్మె ఉన్నది, కానీ ఇక్కడ మండల పరిషత్ ఎంపీడీవో ఎక్కడ భరతమాతను సంస్కృతి కాపాడే బాధ్యత ఎవరిది? సభ్యత సంస్కారం ఎక్కడ. మండల పరిషత్ కార్యాలయానికి 15 మీటర్ల దూరంలో చెట్లు ఖాళీ ప్లేస్ ఉన్నది బైకులను ఆపడానికి ఆ స్థలము లేదా. ప్రజల సమస్యలు పరిష్కరించే మండల పరిషత్ కార్యాలయాన్ని పార్కింగ్ గా చూస్తున్న దృశ్యం, ఇక్కడ ఉన్న స్థానిక ప్రజలు ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేశారు.

# కే.ఎల్.ఐ కాల్వలో గల్లంతైన విద్యార్థి మృతి





నాగర్ కర్నూల్ : 08 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఇంటర్ విధ్యార్థి రవికుమార్(16) కే.ఎల్.ఐ ప్రధాన కాల్వలో గల్లంతై ప్రాణాలు కోల్పోయాడు. మంగళవారం స్నేహితులతో కలిసిఈతకు వెళ్లిన రవికుమార్ నీటి ప్రవాహ వేగానికికొట్టుకుపోయాడు. రెస్క్యూ టీమ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు బుధవారం తిరిగి గాలింపు చేపట్టగా తలుపునూరు గ్రామ శివారులోని గేట్లవద్ద మృతదేహం లభ్యమైందని రిజర్వార్ నీటి ప్రవాహానికి మృతదేహం కొట్టుకొచ్చినట్లుపోలీసులు తెలిపారు. మృతదేహాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి తరలించి పోస్టుమార్తం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# విద్య--నైపుణ్యాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - చెస్ శిక్షణతో విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెంపు -ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి బ్యూరో)**

విద్యా వ్యవస్థ బలోపేతం, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు విద్యార్థుల నైపుణ్యాల పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఇండోర్ స్టేడియంలో మహబూబ్ నగర్ ఫస్ట్, పాలమూరు ఎన్ఆర్ఐ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లకు నిర్వహించిన "ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఆన్ ఇంప్రూవ్ స్కిల్స్ ఇన్ ప్లేయింగ్ చెస్" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో విద్యా రంగం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అనుకున్న స్థాయిలో విద్యా వ్యవస్థ అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర మార్పులు తీసుకురావడానికి కట్టుబడి ఉందన్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, స్కిల్ యూనివర్సిటీలు, ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వృత్తి ఆధారిత విద్యకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై భారీగా ఖర్చు చేసి ఫలితం లేకుండా పోయిందని విమర్శించారు. అదే నిధుల్లో కొంత భాగాన్ని విద్యా అభివృద్ధికి వినియోగించి ఉంటే రాష్ట్రం మరింత పురోగమించేదని అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత




పాఠశాలల్లో మౌలిక వసతుల పెంపుతో పాటు మధ్యాహ్న భోజనం, అల్పాహారం వంటి పథకాల అమలుతో విద్యార్థుల హాజరు, చదువుపై ఆసక్తి పెరుగుతున్నట్లు తెలిపారు. చిన్న వయసులోనే పటిష్టమైన ప్రాథమిక విద్య అందించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం అవుతుందని సూచించారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా చెస్ వంటి ఆటలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. పాఠశాలల్లో చెస్ వంటి ఇండోర్ గేమ్స్‌ను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో చెస్ టోర్నమెంట్లు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్ నగర్ ఫస్ట్ ప్రతినిధులు గుండా మనోహర్, పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం సభ్యులు మహిపాల్ రెడ్డి, ఇంటర్నేషనల్ చెస్ కోచ్ ప్రవీణ్, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, వివిధ పాఠశాలల పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధికి ఆరాధ్య ఫౌండేషన్ ముందడుగు

## –శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలను అందజేసిన కౌన్సిలర్ గుంపల్లి కవిత

**నాగర్ కర్నూల్ : 08 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)**

ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి,స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక కార్యక్రమాలునిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో "సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలరింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్"ను ప్రారంభించి,గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. ఈ శిక్షణకార్యక్రమం ద్వారా మహిళలకు గ్రామాల్లోనే నెల రోజులపాటు కుట్టు శిక్షణ అందించబడింది. శిక్షణ పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేసి స్వయం ఉపాధి దిశగా వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ ఎంజి మణిసాగర్, ఎంజి భ్రమరాంబ దేశిటిక్యాల,కౌన్సిలర్ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకుఇటువంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆరాధ్యఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పలువురు మహిళలు కుట్టు విద్యను అభ్యసించిస్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారు.



# గ్రామీణ అభివృద్ధికి అడుగు

**అంగన్వాడి సిబ్బందికి మొబైల్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 08:

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఉండవెల్లి,ఐజ, మానవపాడు,ఎర్రవల్లి, అల్లంపూర్,మండలాల గ్రామాలలో ఉన్నటువంటి అంగన్వాడి టీచర్లకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు బుధవారం మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలో బలోపేతం చేయడానికి పౌష్టిక ఆహారం పంపిణీ మరింత సమర్థవంతంగా చేయడానికి అంగన్వాడి సిబ్బంది పిల్లల పోషణ,ఆరోగ్యం,విద్యలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో సులభతరం చేయడం, డేటా నమోదు,సమాచార మార్పిడి వేగవంతం చేయడం కోసం 226 మొబైల్ ఫోన్లను పంపిణీ చేశాము అని ఈ మొబైల్ ద్వారా మరింత చేరువ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు మరియు అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



